RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 79 పేజీలు - 08 ఆదివారం 15 ఫిబ్రవరి 2026

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14 : తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.








**తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**

**కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు**

**మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష**

**ఆయారామ్ గయారామ్‌ల హడావిడి**


**సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు**

## హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14 : మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. మిగతా2లో...

## ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

**● ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ ● అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ● బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు**




తొలి అక్షరం/అమరావతి,ఫిబ్రవరి 14: ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు (తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ మిగతా2లో...

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!**

**అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు**

**ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు మిగతా2లో...

## అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

**● వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు ● ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ ● కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 : అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు

మిగతా2లో...

## కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం**

**ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14 : అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం మిగతా2లో...

## ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు




**- రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ**

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14 : మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. మిగతా2లో...



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

**ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే**

**అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**


తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14: తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు.

మిగతా2లో...

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

**● అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం**

**● ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు**




తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ మిగతా2లో...

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది.

ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్‌ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండడేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

## గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

## 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- ట్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా అని నిలదీశారు.

వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్‌ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

- ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

## అక్షరమే ఆయుధంగా ఆశయమే లక్ష్యంగా దాట్ల గ్రామానికి గర్వకారణం టేకు లోకేష్ బాబు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 14:** కష్టం నీడలా వెన్నాడినా పేదరికం అడ్డుగోడగా నిలిచినా పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించారు మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన టేకు లోకేష్ బాబు.తన నిరంతర కృషి అంకితభావంతో ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పి హెచ్ డి పట్టాను సాధించి, గ్రామీణ విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.సాధారణ పేద రైతు కుటుంబంలో టేకు వెంకటస్వామి, పోచమ్మ దంపతులకు జన్మించిన లోకేష్ బాబు ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.పాఠశాల విద్య: దాట్ల ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి వరకు చదువుకున్నారు.ఉన్నత విద్య హనుమకొండలోని కేడీసీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి,అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ (గణితశాస్త్రం) పట్టా పొందారు.**లక్ష్యం:** చిన్ననాటి నుండి డాక్టరేట్ సాధించాలనే సంకల్పంతో జేఎన్టీయూలో పీహెచ్డీలో ప్రవేశం పొందారు.ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ ఎస్ విహెచ్ఎన్ కృష్ణకుమారి, డాక్టర్ ఎం ఎన్ రాజశేఖర్ పర్యవేక్షణలో నుమరీకల్ ఇన్వెస్టిన్ అప్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆఫ్ ఫ్లూయిడ్ ఫ్లో త్రో వేరియస్ జామెంట్రీస్ అనే క్లిష్టమైన అంశంపై లోతైన పరిశోధనలు చేసి, తన థీసిస్‌ను విజయవంతంగా సమర్పించారు.గణిత మరియు భౌతిక శాస్త్ర రంగాల్లో ద్రవ పదార్థాల ప్రవాహం, ఉష్ణ మార్పిడిపై ఆయన చేసిన విశ్లేషణలకు గాను యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రకటించారు. పరిస్థితులు మన భవిష్యత్తును మార్చలేవు మన పట్టుదలే మన తలరాతను మారుస్తుంది" అని లోకేష్ బాబు ఈ సందర్భంగా నిరూపించారు.ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి, జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న యూనివర్సిటీలో డాక్టరేట్ సాధించడంతో దాట్ల గ్రామస్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ బాబు సాధించిన ఈ విజయం రాబోయే తరాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక గొప్ప వెలుగురేఖ అని కొనియాడుతున్నారు.

## మరిపెడ మున్సిపల్ పోరులో ఐదవ వార్డు నుంచి గెలుపొందిన భాస్కర్‌ను శాలువాతో సన్మానించిన మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదవ వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన బోడా భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీపై విరోచిత పోరాటం చేసి గెలుపొందడం అంటే మామూలు విషయం కాదు అన్నారు వారి అధికార దుర్వినియోగం డబ్బు ఎన్ని వాడినా ఆఖరికి ప్రజలు టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారు అన్నారు గెలుపు కోసం కృషిచేసిన యువతకి పెద్దలకి నాయకులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసి రానున్న రోజులు మనవే మరింత పోరాటం చేయాలి అంటూ యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పానుగోతు వెంకన్న వస్త్రం రెడ్డి చరణ్ లతీఫ్ రాము కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు

## క్రాంతి హైస్కూల్‌లో ఒక్కరోజు ఉపాధ్యాయులు విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్







**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో స్వయం పరిపాలన దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉపాధ్యాయులుగా పనిచేసిన విద్యార్థిని, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యత తో కూడినదని ప్రతినిత్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అనునిత్యం ఎంత కష్టపడతారో మాకు తెలిసి వచ్చిందని,విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఎమ్మెల్యే ఊరేగింపు కార్యక్రమం బిక్కోస్ నాయక్ తండా నుండి చంద్రుగొండ క్రాంతి హై స్కూల్ వరకు సంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ , పాఠశాల యాజమాన్య బృందం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధికారికంగా వారు గెలిచిన నైతిక విజయం మాదే

- మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు
- అధికార బలంతో ఎన్ని కుట్రలు చేసిన మా గెలుపును ఆపలేకపోయారు
- మా గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు 15 కౌన్సిలర్లు బరాబర్ గెలిచాం
- ఇప్పుడు ముక్కి మూలిగి 9 గెలవడానికి ఆపసోపాలు పడుతున్నారు
- మా పార్టీని నమ్మి 5 కౌన్సిలర్లు గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికలు వాడి వేడిగా జరిగాయి ఈ ఎన్నికల పోరులో అధికార పార్టీకి ప్రజలు పట్టం కట్టారు కానీ అధికార బలంతో డబ్బుతో వారు గెలిచిన నైతిక విజయం మాత్రం మాదే అంటున్నారు మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మరిపెడ మున్సిపాలిటీలో ఉన్న 15 వార్డులలో 15 కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ గెలిచింది అందులో ఒక అభ్యర్థిని ఇనామస్ చేసుకున్నాం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అన్నారు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు అడ్డగోలుగా హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడంతో ప్రజలందరూ పార్టీని నమ్మడం లేదు అన్నారు అందుకే మరిపెడ మున్సిపాలిటీలో 9 సీట్లు గెలవడానికి ఆపసోపాలు పడ్డారు అన్నారు ఎట్టకేలకు టిఆర్ఎస్ పార్టీని నమ్మి ఐదు వార్డులు గెలిపించిన ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు ఓడిపోయిన అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇచ్చారు రాబోయే రెండు సంవత్సరాల తర్వాత వచ్చే ప్రభుత్వం మనదే ఎవరూ దిగులు చెందాల్సిన పనిలేదు అంటూ ధైర్యం చెప్పారు ఓడిపోయిన కొన్ని కొన్ని వార్డులలో స్వల్ప మెజారిటీతోనే ఓడిపోయాం అన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు మళ్లీ ఇప్పుడు మరొకసారి అధికార పార్టీ మీద ఉన్న వ్యతిరేకత రుజువైంది అన్నారు రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో ఇంకా చురుగ్గా ఉత్సాహంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మరిపెడ మండలంలో స్థానం లేకుండా చేస్తామన్నారు

## మున్సిపోల్‌లో విజయ డంక మోగించిన స్వతంత్ర అభ్యర్థి గౌతమ్ రెడ్డి

- అధికార ప్రతిపక్ష పార్టీలను కాదని చరిత్రత్మక తీర్పునిచ్చిన మరిపెడ ప్రజలు
- భారీ మెజారిటీతో 12వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గౌతమ్ రెడ్డి



**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గౌతమ్ రెడ్డికి ప్రజలు ఊహించని విధంగా ఫలితాన్ని అందజేశారు అక్కడ పోటీ చేస్తున్న అధికార పార్టీ కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ ను కాదని ఇండిపెండెంట్గా పోటీ చేసిన అభ్యర్థి గౌతమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారు ఆ మెజారిటీ ఎలా అంటే మరిపెడ మండలంలో పోటీ చేసిన 15 వార్డులలో గెలిచిన అందరూ అభ్యర్థుల కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించడం డోర్నకల్ నియోజకవర్గం లోని హాట్ టాపిక్ గా మారింది అధికార ప్రతిపక్ష పార్టీలు హోరాహోరీగా ప్రచారాలు చేస్తూ అధికార బలం డబ్బు మద్యం ఎన్ని విధాలుగా ప్రజలను మభ్య పెట్టాలని చూసిన ప్రజలు మాత్రం నిజాయితీకే ఓటు వేశారు అంటున్నారు వారి కుటుంబ చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిది వారి తాతల నుండి తండ్రుల వరకు అందరూ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజలకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ చేదోడు వాదోడుగా ఉండేవారు అన్నారు అదేవిధంగా ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసి రానున్న రోజుల్లో ఎలాంటి కష్టాలు వచ్చిన వారికి అండగా నిలబడతాం అన్నారు

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా అత్తులూరి కోటా చారి,బా లబత్తుల శివకుమార్



**తొలి అక్షరం /ఏన్కూర్ ఫిబ్రవరి 14:** ఏన్కూర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ మండల సంఘ అధ్యక్షులుగా అత్తులూరి కోటా చారి కార్యదర్శిగా బాలాబత్తుల శివకుమార్ ఎన్నుకొనగా ఉపాధ్యక్షులుగా బండపల్లి బ్రహ్మాచారి, రుద్రాక్షల నాగాచార్యుల ను నియమించారు. జూలూరుపాడు తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ నాయకులు తిప్పర్తి శివ, రుద్రాక్షల నరసింహ చారి అధ్యక్షతన నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ప్రచార కార్యదర్శిగా అనంతోజు కృష్ణమాచారి, కోశాధికారులుగా కొనపర్తి కోటా చారి,మల్లెల నాగేశ్వరరావు, అనంతరాజు కృష్ణమాచారి నియమితులు కాగా, కార్యవర్గ సభ్యులుగా పదిలం రామకోటయ్య సత్తనపల్లి నరసింహ చారి తబిటి వెంకటేశ్వర్లు మదూరు వెంకటేశ్వర్లు పడకంటి వెంకట నరసయ్య మదూరి రవీంద్ర చారి తూమాటి పుల్లాచారి తనికెపాటి మాధవాచారి కొరివి భాస్కరాచారి మద్దోజ బ్రహ్మం మద్దోజు రామాచారి కన్నెకంటి రామకృష్ణ గౌరవ అధ్యక్షులుగా చిట్టోజు రామాచారి జుజ్జురి కృష్ణమాచారి శ్రీరామోజు నరసింహాచారి ఉరిమెళ్ళ వెంకటాచారి మల్లెల కోటచార్యులను ఎన్నుకున్నారు



## మృతుడు ఎలుగూరి బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ ఫిబ్రవరి: 14:** మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన ఎలుగూరి బిక్షం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలుగూరి బిక్షం అకాల మరణం అత్యంత బాధాకరమని, వారి కుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో స్థానిక సర్పంచ్ ప్రసన్నరాబర్ట్, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, మాజీ ఎంపిటిసి పుట్టపద్మ, లచ్చిరెడ్డి, మహిముద్, రమేష్ తదితరులు ఉన్నారు.

## లక్ష రూపాయలు ఆర్థికసహాయం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 14:** నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన వరికిప్పల నాగరాజు లి ఇటీవల మృతిచెందడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి లికార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పంపిన లిలక్ష రూపాయలు ఆర్థికసహాయాన్ని బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ తో కలిసి నాగరాజు పిల్లల భవిష్యత్తు కు ఉపయోగించాలని కోరిన ద్దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో వల్లపు శ్రీనివాస్ రెడ్డి బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ గాదగోని రవి ఉప సర్పంచ్ జంజీరాల వెంకన్న మాజీ సర్పంచ్ చింతల రవీందర్ రెడ్డి, వరికుప్పల లింగస్వామి, వరికుప్పల విక్టర్, గాదగోని లింగయ్య, చింతల అమృతా రెడ్డి,గట్టిగొర్ల సైదులు,ఆకుల రమేష్, ముషం యాదగిరి,పందుల రమేష్, వెంకన్న, పులసాని సతీష్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## ఈ బడ్జెట్ సమావేశాల్లో దివ్యంగలకు దిక్కుగా నిలిసెల బడ్జెట్ ప్రవేశపెట్టాలి ప్రభుత్వం : డాక్టర్ ఎన్ అశోక్



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 14:** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు దిక్కు తోచలేని పరిస్థితిలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని నిలబడి సమాజంలో నడవాలంటే ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వారికి ఎక్కువ నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టే బడ్జెట్లో. ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా ఈసారి అంతకు రెండింతలు బడ్జెట్ కేటాయించి అన్ని విధాలను దివ్యాంగులు ముందుకు పోవడానికి వారికి సహకారం అందించాలని. ఇప్పటికీ ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకోకుండా సమాజంలో గౌరవం లేకుండా చేస్తున్నందువల్ల సుప్రీంకోర్టు హైకోర్టులే వారి గురించి దశ నిర్దేశం చెప్పే స్థాయికి వచ్చినందువల్ల తక్షణమే ప్రభుత్వాలు వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి వారి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి వారిని ఒక స్థాయిలో ఉండేలా చేయాలని కోరారు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసి దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం చేయవలసి వస్తుందని. అన్ని శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు నింపకుండా నియమ నిబంధనలు పాటించకుండా ఇప్పటికే దివ్యాంగులను రోడ్డుపై పడేసిన ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడానికి బడ్జెట్ కేటాయించాలి

# ఘనంగా శివస్వాముల జ్యోతిర్ముడి మహోత్సవం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 14:** మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత సదాశివ స్వామి వారి దేవాలయంలో శివ గురు స్వాములు పట్ల నరసింహ,కట్కూరి నరసింహ ఆధ్వర్యంలో శివ స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించి, శ్రీశైలానికి యాత్ర ప్రారంభించారు. 41 రోజుల శివ దీక్షలు స్వాములు భక్తిశ్రద్ధలతో ఆ శివయ్యను తలుచుకుంటూ దీక్ష కాలం ముగించుకొని ఇరుముడి కట్టుకొని శనివారం శ్రీశైల యాత్రకు పయనమయ్యారు. శివాలయం నుండి సుభాష్ సెంటర్ వరకు శివనామస్మరణతో వెళ్లి అక్కడ నుంచి యాత్ర ప్రారంభించారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో శివదీక్షాపరులు జవ్వాజీ శ్రీకాంత్, గుంటోజు జానయ్య చారి,కట్కూరి మురళీకృష్ణ,మోటె నరసింహ,మోటె సైదులు,గట్టు సైదులు,మన్నె లింగస్వామి,కందుల వేణు,మన్నె మల్లేష్ స్వాములు వున్నారు. ఈ ఇరుముడి కార్యక్రమం మహోత్సవంలో చిన్న పెద్దలు, బంధుమిత్రులు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శివ స్వాములను భక్తిశ్రద్ధలతో సాగనంపారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 14:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు అనసూర్య రాధారపు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాల కిషన్ వనం చంద్రశేఖర్ పాల్గొన్నారు

# మహబూబ్ నాయక్ తండా రోడ్డుకు ఇరు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను , కంపను తొలగించడం

**- సర్పంచ్ భానోత్ మంజుల- మీటు నాయక్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీలో అభివృద్ధిలో భాగంగా రోడ్డుకిరుపక్కల పిచ్చి మొక్కలను తొలగిస్తున్న సర్పంచ్ మంజుల మీటు మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ఎంబి రోడ్డు టు స్మశాన వాటిక వరకు రోడ్డు వీరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను అలాగే రోడ్డు సుబ్రం చేయిస్తూ తండాల్లో రోడ్డుపై ఉన్న పెంట కుప్పను తొలగిస్తూ విలేజ్ పార్కు లో ఉన్నా పిచ్చి మొక్కను జె సి బి సహాయంతో తీపిస్తున్న, గ్రామ సర్పంచ్ బానోతు మంజుల –మీటు నాయక్ మరియు ఉప సర్పంచ్ బట్టు సురేష్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డ్ నెంబర్ గ్రామ సిబ్బంది,కరోబార్ భూక్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేళ నిజాంపేట్‌లో అభయ ఆంజనేయ స్వామి గుడిలో శ్రీ రామకృష్ణ నాట్యమండలి 50 వసంతాల స్వర్ణోత్సవ సంబరాలు!

**అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రెండు రోజుల పాటు కళా నీరాజనం**

**జొన్నలగడ్డ జగన్మోహనరావు ఆధ్వర్యంలో తరలివచ్చిన దిగ్గజ కళాకారులు - పద్య నాటక వైభవానికి ప్రేక్షకుల నీరాజనాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 14:** శివనామ స్మరణతో మారుమోగుతున్న నిజాంపేట్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం, పద్యనాటక కళా సౌరభాలతో పులకించిపోయింది. గత 50 ఏళ్లుగా కళాసేవలో నిరంతరంగా కొనసాగుతున్న శ్రీ రామకృష్ణ నాట్యమండలి (స్థాపితం: 1975) తన స్వర్ణోత్సవ వేడుకలను మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రెండు రోజుల నాటక ప్రదర్శనలు భక్తులను, నాటక ప్రియులను మంత్ర



ముగ్ధులను చేశాయి. **అలరించిన పౌరాణిక ఘట్టాలు:** తొలిరోజు ప్రదర్శించిన మయసభ, సతీ సక్కుబాయి, సత్యహరిశ్చంద్ర వంటి నాటకాలు తెలుగు నాటక వైభవాన్ని కళ్లకు కట్టాయి. దుర్యోధనుడిగా పుచ్చా సాంబశివరావు గంభీర నటనాశైలితో ఆకట్టుకోగా, శ్రీకృష్ణుడిగా బి. కాటమరాజు, సక్కుబాయిగా గంధం రాజేశ్వరి తమ అభినయంతో భక్తి పారవశ్యాన్ని కలిగించారు. ముఖ్యంగా సత్యహరిశ్చంద్రుడిగా జొన్నలగడ్డ జగన్మోహనరావు తన అద్భుత వాచికంతో పాత్రలో జీవించగా, చంద్రమతిగా చాగంటి సాయిలక్ష్మి, నక్షత్రకునిగా బి. నారాయణ స్వామి, కాలకౌశికునిగా వి. సూర్య ప్రకాశ్ తమ నటనతో ప్రేక్షకులను మెప్పించారు. చిరంజీవి అభినవ్ లోహితుని పాత్రలో చిరునవ్వులు చిందిస్తూ అందరినీ ఆకర్షించాడు. **సంగీత, సాంకేతిక సహకారం:** ఈ ప్రదర్శనలకు నాయుడు చంద్రబాబు నాయుడు, జె. శ్రవణ్ కుమార్, డోలక్ వీరబ్రహ్మం అందించిన సంగీత సహకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెంకటస్వామి నేతృత్వంలో అందించిన ఆహార్యం (మేకప్) కళాకారుల పాత్రలకు నిండుదనాన్ని చేకూర్చింది. **కళాకారులకు ఘన సత్కారం:** అంతరించిపోతున్న పద్యనాటక కళను భావితరాలకు అందించే లక్ష్యంతో జొన్నలగడ్డ జగన్మోహనరావు చేస్తున్న నిరంతర కృషిని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాల్గొన్న కళాకారులందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వర్ణోత్సవ పురస్కారాలను అందజేశారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో నాటక అభిమానులు, భక్తులు పాల్గొని పద్యనాటక ప్రభావాన్ని మరోసారి చాటిచెప్పారు.

# యువత క్రీడాస్ఫూర్తితో ఎదగాలి: డాక్టర్ దశరథ్‌నాయక్





**తొలి అక్షరం /ఏన్కూర్ ఫిబ్రవరి 14:** గ్రామీణస్థాయి నుంచి యువత క్రీడా స్ఫూర్తితో ఎదగాలని కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ దశరథ్‌నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏన్కూరు మండల పూర్వ క్రీడాకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు బహుతులు అందించి, పూర్వ క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా పూర్వ క్రీడాకారులు పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆటలతోనే స్నేహభావం పెరుగుతుందని, శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని తెలిపారు. నాలుగేళ్లుగా ట్రోఫీలు అందజేస్తున్న దాత చావా మోహన్‌రావును అభినందించారు. క్రికెట్ పోటీల్లో తల్లాడ ప్రథమ, ఏన్కూరు ద్వితియ స్థానంలో గెలుచుకున్నాయి. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ దశరథ్ దంపతులను క్రీడాకారులు సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు చందూలాల్, హరిలాల్‌నాయక్, ఉపాధ్యాయులు నునావత్ శ్రీనివాసరావు, పూర్వ క్రీడాకారులు ఏర్పుల సుధాకర్, రాంబాబు, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ఉపాధ్యాయులు విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- **సెయింట్ థెరిస్సా హై స్కూల్ కస్పాండెంట్, ప్రిన్సిపల్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి.**




**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సెంట్ తెరిస్సా హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉపాధ్యాయులుగా పనిచేసిన విద్యార్థిని, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యత తో కూడినదని, ప్రతినిత్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అనునిత్యం ఎంత కష్టపడతారో మాకు తెలిసి వచ్చిందని,విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా డీఈవో గా టీ చరణ్, ఎంఈఓ గా ఏం, రితిక,హెచ్ ఎం గా బి,లోహిత్ వైస్ ప్రిన్సిపల్ గా, బి,నవ్య,ఎస్ రచన లు పి ఏ గా యశ్విన్ పాష లు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సెయింట్ తెరిస్సా హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబంలో విషాదం.. స్వయంగా వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

- **నేత అంటే కేవలం అధికారం కాదు.. కార్యకర్తల కష్టాల్లో పాలుపంచుకోవడమే: భాస్కరరావు పరామర్శ**





**తొలి అక్షరం/మాడ్గులపల్లి/ఫిబ్రవరి :14:** మండలంలోని కల్వేలపాలెం తోపుచర్ల, కుక్కడం గ్రామాలల్లో పలువురి బి ఆర్ ఎస్ కార్యకర్తల కుటుంబాల ఇళ్లల్లోకి వెళ్లి శనివారం పరామర్శించడం జరిగింది. ఇటీవల కల్వేలపాలెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని పూర్ణయ్య తండ్రి కేసాని సత్యనారాయణ మృతి చెందడంతో వారి కుటుంబాలని, కంబల గోపి రోడ్డు ప్రమాదం లో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడగా అతనితో పాటు కుక్కడం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఎలుగూరి బిక్షం ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది . ఇరువురి కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు పరామర్శించారు. ఆయన వెంట బీర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మాజీ ఎంపీపీ సలహాదారుడు పోకల రాజు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, కుక్కడం సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్ట పద్మ, చొక్కారావు నాంపల్లి జగన్, రామస్వామి, ఏలుగూరి సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరం శివరాత్రి ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

**100 మంది పోలీసులతో నిరంతర పర్యవేక్షణ**

**దర్శనానికి వచ్చే భక్తులకు పూర్తి రక్షణ, సౌకర్యాలు కల్పిస్తాం**

**షాద్ నగర్ ఫ్యూచర్ సిటీ జోన్ డీసీపీ శిరీష రాఘవేందర్ స్పష్టం**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 14:** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఫరూక్ నగర్ మండలం శ్రీ రామలింగేశ్వర స్వామి (రామేశ్వరం) దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష రాఘవేందర్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో లక్షలాది భక్తులు తెలంగాణ నలుమూలల నుంచి రామేశ్వరం ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ సందర్భంగా శనివారం ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు 100 మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియమిస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్, ఎస్ఐలు ప్రణయ్, శివారెడ్డి, ఏఎస్ఐలు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేట గడ్డపై గర్వంగా ఎగిరిన కాంగ్రెస్ జెండా

**• ఘనంగా చిన్న కొర్పుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు • చెరువు ముందు తండా సర్పంచ్ మంగమ్మ- శ్రీనివాస్ • చిన్న కొర్పుల్ సర్పంచ్ భానోత్ అనిత - బద్రు నాయక్**

**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 14:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల విస్తరణ మరియు సంక్షేమ పథకాల సమర్థ అమలే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి. చేసిన అహర్నిశ శ్రమ ఫలితంగా నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించి, కాంగ్రెస్ జెండా గర్వంగా ఎగిరింది.ప్రజలతో మమేకమై, సేవే ధ్యేయంగా ముందుకు సాగిన ఎమ్మెల్యే నాయకత్వానికి ప్రజలు మరోసారి తమ విశ్వాసాన్ని చాటిచెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల అమలుతో నర్సంపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలనే సంకల్పానికి ఈ విజయం నిదర్శనం.ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకుని చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకయ్య, చెరువు ముందరి తండ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కునుసోతు శ్రీను, అధినేతలు బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంచి, కార్యకర్తలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గెలుపొందిన 21 మంది వార్డు కౌన్సిలర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాబోయే మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పెండెం లక్ష్మి రామానంద్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము. వారి నాయకత్వంలో నర్సంపేట మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాము.అలాగే ఈ విజయానికి మార్గదర్శకులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నర్సంపేట పట్టణ నాయకులు, కార్యకర్తలు, ఓటరు మహాశయులు, మీడియా మిత్రులు, అధికారులు, పోలీస్ సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు





తెలియజేస్తున్నాము.ఇకముందు కూడా నర్సంపేట ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ మరింత నిబద్ధతతో సేవ చేస్తుందని తెలియజేస్తున్నాము. ఇందులో భాగంగా ఆత్మకురి శ్రీనివాస్, కాసాని అశోక్, కొయ్యడ ఐలయ్య, బానోతు మోహన్ ,పాలిత్య శంకర్, మూడు జానీ, బానోతు విజేందర్, బానోతు సురేష్, గుగులోతు శ్రీనివాస్, గంగపురి చంద్రమౌళి, పబ్బతి సుధాకర్, కొండపల్లి వెంకట్ రెడ్డి, తోగరు కుమార్,తోగరు ఆగమల్లు,చీరబోయిన సుధాకర్, అన్నెబోయిన రాజు,సారయ్య, బానోతు వంశీ తదితరులు పాల్గొన్నారు.చిన్న కార్పోల్ గ్రామ సర్పంచ్ అనిత- భద్రు,చెరువు ముందరి తండా గ్రామ సర్పచ్ కునుసోతు మంగమ్మ- శ్రీను. పాల్గొనడం జరిగింది.

---

# విద్యార్థిని, విద్యార్థుల్లో టాలెంట్ టెస్టులతో తార్కిక ఆలోచన శక్తి పెంపు



**• టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ • వరంగల్ జిల్లా నెక్కొండలో ముగిసిన ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ • జిల్లా స్థాయికి ముగ్గురు ఎంపిక**

**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 14:** విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచే తార్కిక ఆలోచన శక్తిని, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సైన్స్ టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదం చేస్తాయని, నెక్కొండ జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం కన్వీనర్స్ శ్రవణ్ కుమార్, సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన టెస్ట్ కు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీదేవి ,శ్రవణ్





కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ వైఖరులను పెంపొందించే లక్ష్యంతో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దన్నారు . ఫిజికల్ సైన్స్ పట్ల విద్యార్థులలో ఉన్న అపోహ, భయాలను తొలగించి వారిని అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకే ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం పనిచేస్తున్నదన్నారు. ఇలాంటి పరీక్షలలో ప్రతిభ జాతిన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం ఏర్పడడంతో భవిష్యత్తులో సైన్స్ ఇంజనీరింగ్ పరిశోధనా రంగాలలో సరైన




మార్గాన్ని ఎంచుకునేందుకు దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఆన్లైన్ విధానంలో బహుళైచ్చిక ప్రశ్నలతో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సంపత్ కుమార్, శ్రీనివాస్,లక్ష్మి, సరిత భవాని తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి విజేతలు వీరే.. మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టెస్ట్ లో నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మార్త హర్షిని, తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఈదునూరి వెన్నెల ఇద్దరూ సమాన మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, అదే పాఠశాలకు చెందిన ఎన్. అక్షిత ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థులకు హెచ్ఎం శ్రీదేవి నిర్వాహకులు బహుమతులు అందించారు. ఈ ముగ్గురు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.

---

# అశోకుడి వ్యూహం ఫలించింది.. కమలం వికసించింది

**• 9వ వార్డులో చక్రం తిప్పిన అశోకుడు • భారతీయ జనతా పార్టీ గెలుపుకు బీజం వేసి చరిత్ర సృష్టించిన యువ నేత**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 14:** స్థానిక రాజకీయాల్లో కష్టపడితే ఫలితం తప్పదనే విషయాన్ని మరోసారి నిరూపించారు యువనేత అశోక్. ఇటీవల జరిగిన షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన, ప్రజల నమ్మకాన్ని ఓట్లుగా మలుచుకుని కాంగ్రెస్ అభ్యర్థిపై 199 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా షాద్‌నగర్ రాజకీయాల్లో బిజెపి గెలుపుకు బీజం వేశారు.సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అశోక్ . ఊహ తెలిసిన నుంచే సామాజిక చైతన్యంతో ముందుకు సాగారు.విద్యార్థి దశలోనే అన్యాయాలపై పోరాడుతూ విద్యార్థి సంఘాల ద్వారా ఉద్యమాలు చేపట్టారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో అడుగుపెట్టి, క్రమంగా బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చురుకైన కార్యకర్తగా ఎదిగారు. ఆయన చురుకుదనం, కృషిని గుర్తించిన పార్టీ నాయకత్వం యువత విభాగంలో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించింది.గతంలో మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా నిరాశ చెందలేదు.ఆ ఓటమినే గుణపాఠంగా మార్చుకుని ప్రజల సమస్యలపై మరింత దృష్టి సారించారు. ప్రతి కాలనీలో పర్యటిస్తూ నీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజ్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేశారు.ప్రజల మధ్యే ఉంటూ వారి నమ్మకాన్ని సంపాదించారు.ఈసారి ఎన్నికల్లో వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగారు.ఇంటింటి ప్రచారం, యువతను సమీకరించడం, మహిళల మద్దతు పొందడం వంటి చర్యలు గెలుపుకు దోహదపడ్డాయి.ప్రచారానికి కేంద్ర మంత్రిగా ఉన్న జి. కిషన్ రెడ్డి స్వయంగా హాజరై అశోక్‌ను గెలిపించండి.అభివృద్ధి నా బాధ్యత అంటూ ప్రజలను ఆకట్టుకోవడం మరింత ఊపునిచ్చింది.ఇక స్థానికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభావం ఉన్న వార్డులో గెలవడం అంత ఈజీ కాదని రాజకీయ వర్గాలు భావించాయి.కాంగ్రెస్ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసినా అశోక్ ప్రజాభిమానాన్ని అధిగమించలేకపోయింది.కష్టం, నిబద్ధత, ప్రజల మధ్య అనుబంధం ఉంటే విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని నిరూపించాడు.చివరకు అశోక్ వ్యూహం ఫలించి కమలం వికసించింది.ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లో నిలబెట్టుకుంటా. ఇచ్చిన హామీల అమలే నా మొదటి లక్ష్యమని అశోక్ స్పష్టం చేశారు.అభివృద్ధే అజెండాగా ముందుకు సాగనున్నానని ఆయన పేర్కొన్నారు.

# ముదిరాజులకు సముచిత న్యాయం కల్పించండి

**• అందె మోహన్‌కు చైర్మన్ పీఠం పట్టం కట్టాలి • తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** సామాజిక వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించడంతో పాటు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పదవులు అధికారానికి మాత్రమే కాకుండా కష్టపడి పనిచేసిన వారికి న్యాయం చేయడానికి వేదిక కావాలని పేర్కొన్నారు.షాద్ నగర్ పట్టణంలో జరిగిన సమావేశంలో తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్,యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ మాట్లాడుతూడ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులను గుర్తించాలని కోరారు. ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలుపొందిన కౌన్సిలర్ అందె మోహన్‌కు చైర్మన్ పీఠం దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పార్టీకి అండగా నిలిచిన సామాజిక వర్గాలకు తగిన గౌరవం ఇవ్వడం నాయకత్వ బాధ్యతని,ముఖ్యంగా ముదిరాజ్ సమాజానికి సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.యువశక్తికి అవకాశమిస్తే పట్టణాభివృద్ధి వేగవంతమవుతుందని,సామాజిక బాధ్యతతో పనిచేసే నాయకులకు పదవులు దక్కితే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

---

# పవిత్ర మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు

**- జాతీయ మానవ హక్కుల కమిటీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఫిబ్రవరి 14:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల పరిధిలో జరుపుకోబోయే ఈ పవిత్ర మహాశివరాత్రి సందర్భంగా, శివశక్తుల అనుగ్రహంతో మీ జీవితంలో శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం, మరియు సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటూ,చెన్నారావుపేట మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు మండల ప్రజలకు హృదయపూర్వక మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.జాతీయ మానవ హక్కుల కమిటీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్.

# షాద్‌నగర్ చైర్మన్ పీఠం అందే మోహన్‌కే..యూత్ కాంగ్రెస్ కోరారు

**యువ నాయకుడు అందే మోహన్‌కు మున్సిపల్ చైర్మన్ అవకాశం..**

**షాద్ నగర్ చైర్మన్ పదవికి యువ నాయకుడు అందే మోహన్ కే ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బి.నరేందర్ కోరారు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 14:** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఎమ్మెల్యే శంకర్ వెంబడి ఉంటూ నిరంతరం అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు ఏ ప్రజా సేవనైనా జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడే. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు కోరారు చేస్తున్నారు.ప్రతి ఒక్కరూ అందే మోహన్ కె మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కాలని కోరుకుంటున్నారు షాద్ నగర్ యువ నాయకులు,అభిమానుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మంచి మనసున్న మారాజు... రాజేందర్ రెడ్డిపై అపనిందలు ఆపాలి

**• కాంగ్రెస్ పార్టీ యువనేత అమ్మపురం శేఖర్ గౌడ్ స్పష్టం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డిపై కక్ష సాధింపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ యువనేత శేఖర్ పేర్కొన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందించిన వ్యక్తిపై ఆధారంలేని నిందలు వేయడం తగదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో 3,4 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయం చెందిన నేపథ్యంలో కొంతమంది కార్యకర్తలు, అభిమానులు ఆవేశంతో తన వెంచర్ రోడ్డుకు అడ్డంగా గుంతలు తవ్విన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. అయితే అభిమానులు చేసిన పనికి రాజేందర్ రెడ్డిని బాధ్యుడిగా చూపడం సరైంది కాదన్నారు.చటాన్‌పల్లి, రాంనగర్ ప్రాంతాల్లో ఆయన సేవల గురించి ప్రజలను అడిగితే వాస్తవం బయటపడుతుందని తెలిపారు. మచ్చలేని మనసుకు మచ్చ అంటించే కుట్రలు ఎంతకాలం నిలవవని, ప్రజలే తుది తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు.అభిమానులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని పిలుపునిచ్చారు.అభిమానులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని పిలుపునిచ్చారు.



# ముదిరాజ్ ఓటు బ్యాంక్‌కు న్యాయం చేయాలి

● షాద్‌నగర్‌లో ముదిరాజులకు సముచిత ప్రతినిధిత్వం కల్పించాలి ● భారీ మెజార్టీతో గెలిచిన అందేమోహన్‌కు చైర్మన్ పదవి కట్టబెట్టాలి: యువ నేత మంగ మధు విజ్ఞప్తి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** షాద్‌నగర్ మున్సిపాలిటీలో ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువనేత మంగ మధు అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి అందేమోహన్‌కు చైర్మన్ పీఠం కట్టబెట్టాలని స్థానిక నాయకులు, ప్రజలు, సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంగ మధు మాట్లాడుతూ…పట్టణ కేంద్రంలో అత్యధిక ఓటు అత్యధిక మెజార్టీతో 767 గెలుపొందిన అందేమోహన్ ముదిరాజ్ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం న్యాయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో పదివేలకుపైగా ఓటు బ్యాంకు కలిగిన ముదిరాజ్ సమాజానికి తగిన గౌరవం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో గెలిపించిన అభ్యర్థికి బాధ్యతలు అప్పగించకపోతే అది సామాజిక న్యాయానికి విరుద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణం జోక్యం చేసుకుని ముదిరాజ్ వర్గానికి సముచిత ప్రాధాన్యత కల్పించాలని మంగ మధు విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అందేమోహన్‌ను చైర్మన్‌గా నియమిస్తే పట్టణాభివృద్ధికి మరింత ఊపందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్ 18వ వార్డు సంతోష్ బాయి చందూలాల్ ఘన విజయం.. ప్రజల ఆనందోత్సవాలు

● 18వ వార్డులో అభివృద్ధి అవకాశాలు కాలనీ వాసులు ఆనందం






**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా జమాల్పూర్ సంతోష్ బాయి చందూలాల్ ఘన విజయం సాధించారు. ఈ విజయంతో వార్డు ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే స్థానికులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు.థంగెడపల్లి శంకర్, కత్తి శేఖర్ అప్ప వంటి సీనియర్ నాయకులు మరియు కాలనీ వాసుల సంపూర్ణ మద్దతుతో ఈ విజయాన్ని సాధించామని జమాల్పూర్ సంతోష్ బాయి చందూలాల్ తెలిపారు. ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలనే సంకల్పానికి ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ విజయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి 18వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవనే తన ధ్యేయమని స్పష్టం చేశారు. ఆమె విజయం ద్వారా 18వ వార్డులో అభివృద్ధి పథంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చైర్మన్ పీఠానికి అర్హుతుడు బస్వం అప్ప

● విరశైవకులకు అవకాశం ఇవ్వండి ● కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్వం అప్ప కె మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలి ● కరుడుగట్టినా కాంగ్రెస్ నాయకుడు రాములు, యాదమ్మ ● బస్వం అప్పతోనే షాద్ నగర్ పట్టణ అభివృద్ధి

● షాద్ నగర్ పట్టణ మరియు ఎల్.ఎన్.కాలనీవాసుల కోరిక

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ సీనియర్ నాయకులు విరశైవ బస్వం అప్ప తోనే సాధ్యం అని కరుడుగట్టినా కాంగ్రెస్ నాయకులు రాములు, యాదమ్మ మరియు షాద్ నగర్ పట్టణ ప్రముఖులు,ఎల్. ఎన్ కాలనీవాసులు తెలిపారు. షాద్ నగర్ పట్టణ అభివృద్ధి జరగాలంటే ఆవేశం తో కాకా ఆలోచన తో అలోచించి ముందుకు సాగితేనే అది సాధ్యం అవుతుందని అన్నారు.నిఖార్సైన నాయకుడు, పట్టణ వాసులందరితో మమేకమై అందరిని కలుపుకుపోయే తత్వం బస్వం అప్ప సొంతం అని పట్టణ వాసులు అంటున్నారు. రాజకీయాలలో అపార అనుభవం తో పాటు పార్టీ లో అపర చాణిక్యుడు గా ముందుకు సాగుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తోడుగా పార్టీ ని అన్నివిధాలుగా ముందుకు నడిపిస్తున్న బస్వం అప్ప కె మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు రాములు, యాదమ్మ, పట్టణ వాసులు కోరుతున్నారు.పట్టణం అభివృద్ధి చెందాలంటే రాజకీయ అనుభవం కలిగిన నాయకుడయితేనే అది సాధ్యం అవుతుందని ఆవేశం తో పని చేసే వారైతే అభివృద్ధి మాట దేవుడెరుగు మళ్ళీ పాత షాద్ నగర్ లాగే తయారవుతుందని పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు . మరి చైర్మన్ పీఠం ఎవరిని వారిస్తుందో చూడాలి.



# మున్సిపాలిటీ అధ్యక్షుడి రాజీనామా

● బీజేపీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ నిర్ణయం ● కోరమోని హరి భూషణ్ పటేల్ స్పష్టం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 14:** షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తన రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌కు సమర్పించారు.పదవికి రాజీనామా చేసినప్పటికీ, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి సాధారణ కార్యకర్తగా సేవలందిస్తానని పేర్కొన్నారు.ఇన్ని రోజులు పార్టీ అభివృద్ధికి సహకరించిన పార్టీ అధిష్టానం, జిల్లా నాయకత్వం, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల్లో గెలుపోటములు సహజం

● దాడులు, దౌర్జన్యాలు మాకు రావు ● గెలిచిననా, ఓడినా ప్రజల మధ్యే

● వెన్నుపోటు పొడిచిన వారికీ సమయమే జవాబు చెబుతుంది



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** ఎన్నికల్లో గెలుపోటములు సహజమే… గెలిచినా… ఓడినా…ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ చటాన్ పల్లి, రాంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తనపై నిందలు వేయడం సరికాదని చేగూరి రాజేందర్ రెడ్డి అన్నారు. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 3,4 వార్డులలో విజయం సాధిస్తాం అనుకున్న స్థానాలను కొంతమంది వెన్నుపోటు దారులతో కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. తనకు గెలుపోటములు సమానమని ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజా సేవ చేస్తూ ప్రజాజీవనంలో ఆదర్శంగా ఉంటానని అన్నారు. ఓటమి చెందానని కక్ష్యలు, కార్పన్యాలకు పాల్పడే తత్వం తనది కాదని అన్నారు. ఎవరి మనస్తత్వం ఏంటో చటాన్ పల్లి, రాంనగర్ ప్రజలను అడిగితే తెలిసిపోతాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 3,4 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పరాజయం పొందిందన్న ఆవేశంలో, బాధతో కొంతమంది కార్యకర్తలు, అభిమానులు తన వెంచర్ లోని రోడ్డుకు అడ్డుగా గుంతలను తీశారని తెలిపారు. ఈ విషయం తన దృష్టికి రాగానే ఇది సరికాదని, పదిమంది నడిచే దారిని తవ్వవద్దని వారిని హెచ్చరించా నని అన్నారు. కొంతమంది దురుద్దేశంతో రాజకీయ కక్షతో తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేయడం, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల అప్పుడే గాని ఎప్పుడు ఉండకూడదని అన్ని పార్టీల నాయకులు తమ వార్డుల అభివృద్ధికి సోదర భావంతో కలిసిమెలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. తనకు రాజకీయాలు, ఎన్నికలు కొత్త కావని కానీ కొంతమంది వెన్నుపోటు దారులు డబ్బుల కోసం తిన్నింటి వాసాలు లెక్కబెడుతున్నారని, ఇది సరికాదని సరైన సమయంలో దేవుడు వారికి తగిన సమాధానం ఇస్తాడని తెలిపారు. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేందుకు కొంతమంది దురుద్దేశంతో ఆడుతున్న నాటకమే ప్రస్తుత పరిస్థితులకు నిదర్శనమని, సమయమే వారందరికీ సమాధానం చెబుతుందని చేగూరి రాజేందర్ రెడ్డి అన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠానికి అర్హుతుడు బస్వం అప్ప

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్వం అప్ప కె మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలి ● జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 14:** షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ సీనియర్ నాయకులు బస్వం అప్ప తోనే సాధ్యం అని జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప మరియు షాద్ నగర్ పట్టణ ప్రజలు తెలిపారు.షాద్ నగర్ పట్టణ అభివృద్ధి జరగాల ంటే ఆవేశం తో కాకా ఆలోచన తో అలోచించి ముందుకు సాగితేనే అది సాధ్యం అవుతుందని అన్నారు.నిఖార్సైన నాయకుడు, పట్టణ వాసులందరితో మమేకమై అందరిని కలుపుకుపోయే తత్వం బస్వం అప్ప సొంతం అని పట్టణ వాసులు అంటున్నారు. రాజకీయాలలో అపార అనుభవం తో పాటు పార్టీ లో అపర చాణిక్యుడు గా ముందుకు సాగుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తోడుగా పార్టీ ని అన్నివిధాలుగా ముందుకు నడిపిస్తున్న బస్వం అప్ప కె మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప మరియు పట్టణ వాసులు కోరుతున్నారు.

# గంగమ్మ కోసం మరోసారి భూగర్భ జలాల అన్వేషణ

బండకుంట తండాలో సేవాలాల్ మాహారాజ్ గుడి పరిసరాల్లో భూగర్భ పరిశోధనలు

ఎంత ఖర్చైనా సరే.. గిరిజనులకు నీళ్లు అందిస్తా.

బీసీ సేన జిల్లా అధ్యక్షుడు కేశమోని శ్రీను స్పష్టం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 14:** గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో వెనుకడుగు వేయకుండా జిల్లా బీసీ సేన అధ్యక్షుడు కేశమోని శ్రీను (సదర్ శ్రీను) ముందుకు సాగుతున్నారు. బండకుంట తండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆయన భగీరథ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఏడాది క్రితం లక్షల రూపాయలు వెచ్చించి రెండు బోరు బావులు త్రవ్వించినప్పటికీ ఫలితం లేకపోయింది. భూగర్భ జలాలు అందుబాటులోకి రాకపోయినా ఆయన ప్రయత్నాలు ఆగలేదు.తాజాగా సేవాలాల్ మహారాజ్ గుడి పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భూగర్భ జల అన్వేషణ యంత్రంతో పరిశోధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా సదర్ శ్రీను మాట్లాడుతూ…గిరిజనులకు తాగునీరు అందే వరకు ఎంత ఖర్చైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. గంగమ్మ తల్లి కనికరించే వరకు ప్రయత్నాలు ఆపేది లేదన్నారు. వెనకబడిన గిరిజన ప్రజల దాహార్తి తీర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.స్థానిక గిరిజనులు ఆయన పట్టుదలపై హర్షం వ్యక్తం చేశారు.సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన మల్లేశం గౌడ్

**తొలి అక్షరం/సూర్యాపేట జిల్లా,ఫిబ్రవరి 14 :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన జిల్లా ప్రతినిధుల సమక్షంలో నూతనంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది దానిలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా హన్మకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గౌడ ముద్దు బిడ్డ ఆముదాలపేల్లి మల్లేశం గౌడ్ ను రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నుకున్నరు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతు గీత వృత్తినే నమ్ముకొని వృత్తిని చేస్తున్న గీత కార్మికులకు ఏలాంటి ఆపద వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని నన్ను రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి రమణ గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లకు హన్మకొండ జిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ గౌడ్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



**తొలి అక్షరం/అన్నమయ్య జిల్లా: పుంగనూరు : ఫిబ్రవరి 14 :** చౌడేపల్లి మండలం లోని స్థానిక ఎస్సీ బాలురు, బాలికల వసతి గృహాలలో మాజీ ముఖ్యమంత్రి దానం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారుమీ వార్డన్లు దీప,సురేష్ ల ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన దామోదరం సంజీవయ్య నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. రాష్ట్రంలో ఆయన తీసుకున్న చర్యలపై విద్యార్థులకు వివరించారు. చిన్నతనం నుంచి దామోదరం సంజీవయ్య ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప, సిఐటియు మండల కార్యదర్శి డాక్టర్ చంద్ర, బహుజన సేవా సమితి నాయకులు కృష్ణమూర్తి, బస్టాండ్ శేఖర, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌తో కీలక మ్యాచ్ కోసం టీమిండియా కసరత్తు



## సమాలోచనలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

## నలుగురు కీలక ప్లేయర్లను బరిలోకి దిగే చాన్స్

## నేడు కొలంబోలో పాక్‌తో ఇండియా మ్యాచ్

2026 టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే కీలక పోరుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్ కోసం కోచ్ గౌతమ్ గంభీర్ ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకేసారి నలుగురు మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్లను రంగంలోకి దింపేందుకు సిద్ధమయ్యాడు. అంటే, ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్‌లో కోచ్ గౌతమ్ గంభీర్ తన స్పిన్ అస్త్రాలను పాకిస్థాన్ జట్టుపై ప్రయోగించేందుకు సిద్ధమయ్యాడు. భారత స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తిగా ఫిట్ గా ఉన్నాడు. జట్టులో చేరాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సుందర్‌కు ఆడే అవకాశం రాలేదు. కానీ, కోచ్ గౌతమ్ గంభీర్ ఈ యువ స్పిన్ ఆల్ రౌండర్‌ను పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో నేరుగా బరిలోకి దించవచ్చని భావిస్తున్నారు. సుందర్ తన బౌలింగ్ తోనే కాదు, బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ షాట్లు కూడా కొట్టగలడు. ఇది మ్యాచ్‌లో కీలకం అవుతుంది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదు. అయితే, కుల్దీప్ యాదవ్ ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్‌పై ఆడే ఛాన్స్ ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో కుల్దీప్ 8 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో 6.58 ఎకానమీ రేటును కూడా కొనసాగించాడు. అందుకే కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌ను ఎలాగైనా ఆడించాలని కోరుకుంటాడు. గతంలో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టిన ఆర్. ప్రేమదాస పిచ్‌పై కుల్దీప్ యాదవ్ భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడవచ్చు. భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ పాత్ర పాకిస్తాన్ పై చాలా ముఖ్యమైనది కానుంది. ఎందుకంటే, అక్షర్ తన ఎడమ చేతి వేలు స్పిన్ తో పాకిస్తాన్ ను ఇబ్బంది పెట్టడమే కాకుండా, బ్యాట్ తో భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం కూడా కలిగి ఉన్నాడు. పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్లలో వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీయాలని లక్ష్యంగా పెట్టుకుంటాడు. కోచ్ గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, అక్షర్ ఈ ప్రయత్నంలో కీలక ఆటగాడు కావొచ్చు. కుడిచేతి వాటం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ చాలా మంది బ్యాట్స్‌మెన్‌లకు అర్థం కాదు. అయితే, స్పిన్-ఫ్రెండ్లీ ఆర్. ప్రేమదాస పిచ్‌పై, వరుణ్ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారవచ్చు. పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు టీ20ఐలలో వరుణ్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, 2026 ప్రపంచ కప్‌లో తన గణాంకాలను మార్చుకోవాలని చూస్తున్నాడు. 2026లో భారతదేశం తరపున ఐదు మ్యాచ్‌ల్లో వరుణ్ ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కేవలం 7.72 మాత్రమే.



## దమ్ముంటే అభిషేక్ శర్మను ఆడించండి’

### - సూర్యకు పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా సవాల్!

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఓ ఆసక్తికరమైన సవాల్ విసిరారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ గత నమీబియా మ్యాచ్‌కు ముందు కడుపులో నొప్పి కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. అయితే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాత్రం అభిషేక్ కోలుకోవాలని, అతను భారత్ తుది జట్టులో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. “అభిషేక్ శర్మ రేపటి మ్యాచ్ ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. మేము అత్యుత్తమ ఆటగాళ్లతోనే పోటీ పడాలనుకుంటున్నాము” అని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియా సమావేశంలో పేర్కొన్నాడు. గత ఆసియా కప్‌లో పహల్గాం దాడికి నిరసనగా భారత జట్టు పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇది అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై స్పందిస్తూ సల్మాన్ ఆఘా.. “రేపటి మ్యాచ్‌లో క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని ఆశిస్తున్నాను” అని వ్యాఖ్యానించాడు. అయితే మరి పాక్ జట్టు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందా అని అడగ్గా.. “అది రేపు తెలుస్తుంది” అంటూ దాటవేశాడు. పాక్ బౌలర్ ఉస్మాన్ తారిఖ్ విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అతని బౌలింగ్ యాక్షన్ అక్రమమని వార్తలు వస్తున్న నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అతనికి మద్దతుగా నిలిచాడు. “అతని యాక్షన్ ఇప్పటికే రెండుసార్లు క్లియర్ అయ్యింది. మీడియా అనవసరంగా హైప్ చేస్తోంది. యాక్షన్ క్లియర్ అయినప్పుడు ఇక చర్చ ఎందుకు” అని సల్మాన్ ప్రశ్నించాడు. ఉస్మాన్ తారిఖ్ తన వింత యాక్షన్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడతాడని భావిస్తున్నారు.

## ప్రియురాలికి హార్దిక్ పాండ్యా మరిచిపోలేని జ్ఞాపకం



ఫిబ్రవరి 15న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ ఉన్నప్పటికీ భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్ మహికా శర్మకు ఈ వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకంగా మార్చారు. తన గర్ల్‌ఫ్రెండ్ పేరులోని మొదటి అక్షరం ‘వీ’ని తన మెడ వెనుక భాగంలో పాండ్యా టాటూ వేయించుకున్నాడు. ఈ టాటూను సెలబ్రిటీ టాటూ ఆర్టిస్ట్ సన్నీ భానుశాలి, లీడ్ ఆర్టిస్ట్ తుషార్ మరానే రూపొందించారు. హార్దిక్ ఎం అక్షరంతో కొత్త టాటూ మహికా శర్మపై తన ప్రేమను వ్యక్తం చేస్తోంది. ఈ వాలెంటైన్స్ డే ఆమెకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఫ్యాన్స్ సైతం కామెంట్లు చేస్తున్నారు. టీమ్ సమాచారం ప్రకారం, హార్దిక్ పాండ్యా మొదట మహికా కోసం కేవలం ఒక చిన్న టాటూ వేయించుకోవాలని అనుకున్నాడు. కానీ వారు తమ రిలేషన్, ఒకరి గురించి ఒకరు మాట్లాడుకుంటున్నప్పుడు, ఆ ఐడియా పెద్దదిగా మారింది. చివరికి వాలెంటైన్స్ డే గిఫ్ట్ గా మారింది. టాటూలో మీరు గమనిస్తే.. 2 చిరుతపులులు ఉన్నాయి. మొదటి చిరుతపులి చాలా పవర్‌ఫుల్, నేచురల్‌గా కనిపిస్తుంది. ఇది హార్దిక్ పాండ్యా బలాన్ని, శ్రమను సూచిస్తుంది. రెండో చిరుతపులి లైన్ ఆర్ట్‌లో రూపొందించారు. ఇది మొదటి చిరుత చుట్టూ తిరుగుతున్నట్లు ఉంటుంది. తన గాళ్‌ఫ్రెండ్ మహికా పేరులోని మొదటి అక్షరం ‘వీ’ స్పష్టంగా కనిపిస్తుంది. హార్దిక్ మొదట కేవలం మహికా పేరులోని మొదటి అక్షరాన్ని మాత్రమే టాటూ వేయించుకోవాలని భావించాడని సన్నీ భానుశాలి తెలిపారు. కానీ మాట్లాడుతున్న సమయంలో వారి బంధంలోని ఒక స్పెషల్ స్టోరీ బయటకు వచ్చింది. వారు ఒకరికొకరు బలాన్ని అందించే పార్ట్‌నర్స్ కావాలని భావించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్థవంతంగా చూపించడానికి చిరుతపులి టాటూ సరైన చిహ్నంగా మారింది. ఈ టాటూ కేవలం ఫ్యాషన్ కోసం మాత్రమే కాదు. కొన్ని టాటూలు కేవలం అడిగితే, లేక ఎవరైనా సూచిస్తే వేసుకుంటారు.

## కుల్దీప్ లేకుండా భారత్ మ్యాచ్ గెలవలేదు

### - టీమిండియా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్



ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో భారత్ తదుపరి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో, రెండు దేశాల అనుభవజ్ఞులు తమ తమ జట్లపై సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ కోసం టీమిండియా తన ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పు చేయాలని సునీల్ గవాస్కర్ సూచించారు. స్పిన్‌కు అనుకూలమైన కొలంబో పిచ్‌పై భారత్ గెలవాలంటే, అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో ఈ పవర్ ఫుల్ స్పిన్నర్‌ను ఖచ్చితంగా జట్టులోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, లెజెండరీ వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ భారత జట్టు యాజమాన్యానికి ఒక ప్రధాన సూచన చేశారు. ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రస్తుతం ఫామ్‌లో లేడని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. నమీబియాతో జరిగిన చివరి మ్యాచ్‌ను వివరిస్తూ, నమీబియా బ్యాట్స్‌మెన్స్ అర్ష్‌దీప్‌ను ఓడించిన విధానం, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేకపోయాడని, పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని స్థానంలో స్పిన్నర్‌ను ఆడించాలని ఇది సూచిస్తుందని అన్నారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే బౌలింగ్ చేస్తున్నప్పుడు అర్ష్‌దీప్ తన నాలుగు ఓవర్లు పూర్తి చేయలేదని సునీల్ గవాస్కర్ తెలిపారు. కెప్టెన్‌కి అతనిపై ఉన్న నమ్మకం సన్నగిల్లిందని స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్తాన్ లాంటి బలమైన జట్టుతో పోటీ పడేటప్పుడు, ఒత్తిడిలో పరుగులు లీక్ చేసే బౌలర్‌తో మీరు రిస్క్ తీసుకోలేరంటూ ఎత్తిచూపాడు. గవాస్కర్ ప్రకటన సాధారణమైనది కాదు, ఎందుకంటే అతను తరచుగా జట్టు ప్రదర్శనను నిశితంగా పర్యవేక్షిస్తుంటాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లు ఎల్లప్పుడూ ఒత్తిడితో కూడిన ఆట అని, శ్రీలంక పిచ్‌లు, ముఖ్యంగా కొలంబోను స్పిన్నర్లకు స్వర్గధామంగా భావిస్తారని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కుల్దీప్ యాదవ్ మణికట్టు స్పిన్ పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్‌ను నాశనం చేసే అవకాశం ఉందని గవాస్కర్ నొక్కి చెప్పాడు. భారత్ ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడినప్పుడల్లా వారు విజయం సాధించారని చరిత్ర చూపిస్తుందని ఆయన అన్నారు. కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నర్ అని, అతను లేకుండా పాకిస్థాన్‌ను ఓడించడం కష్టమని ఆయన అన్నారు. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్ వేయడం చూస్తే, పాకిస్తాన్ మ్యాచ్ కోసం అర్ష్‌దీప్ స్థానంలో జట్టు యాజమాన్యం ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తుందో అర్థం అవుతుందని గవాస్కర్ అన్నారు. జట్టులో కుల్దీప్ ఉండటం బౌలింగ్ కు వైవిధ్యాన్ని జోడించడమే కాకుండా వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లతో కలిసి పాకిస్తాన్ ఆటగాళ్లను ట్రాప్ చేయగలడు. దీనిని పాకిస్తాన్ బ్యాటర్స్ అధిగమించడం కష్టమని నిరూపించవచ్చు.

## ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ విజయం



టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నేడు కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ అద్భుత విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తుచేసింది. వెస్టిండీస్ చేతిలో ఓటమి తర్వాత డీలా పడ్డ ఇంగ్లాండ్‌కు ఈ గెలుపు టానిక్‌లా పనిచేసింది. మొదట బౌలింగ్లో అదిల్ రషీద్ మాయ చేయగా, ఛేజింగ్ లో టామ్ బాంటన్ వీరోచిత ఇన్నింగ్స్ తో జట్టును గెలిపించాడు. స్కాట్లాండ్ నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మరో 10 బంతులు మిగిలి ఉండగానే, 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ తన సూపర్-8 అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ సారథి హ్యారీ బ్రూక్ బౌలింగ్ ఎంచుకోవడంతో స్కాట్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ఇంగ్లీష్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు స్కాట్లాండ్ బ్యాటర్లు నిలవలేకపోయారు. ఆ జట్టు నిర్ణీత 19.4 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్కాట్లాండ్ తరపున రిచీ బెరింగ్టన్ 49 పరుగులతో ఒంటరి పోరాటం చేయగా, టామ్ బ్రూస్ 24 పరుగులు జోడించాడు.

## వరుణ్ చక్రవర్తి వర్సెస్ పాకిస్థాన్..



భారత జట్టు టీ20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయాల లక్ష్యంతో శ్రీలంకలో అడుగుపెట్టింది. ఆదివారం పాకిస్థాన్‌తో జరగనున్న మ్యాచ్‌లో అందరి కళ్లు వరుణ్ చక్రవర్తిపైనే ఉన్నాయి. ప్రస్తుతం ఐసీసీ టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నెంబర్-1 స్థానంలో ఉన్న వరుణ్, గత ఏడాది ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను చిత్తు చేయడంలో కీలక పాత్ర పోషించి ఈ స్థానాన్ని దక్కించుకున్నాడు. అయితే, 2021లో పాక్‌తో జరిగిన ఒక చేదు జ్ఞాపకం అతడిని ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. 2021 టీ20 ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి తన అరంగేట్రం మ్యాచ్‌ను పాకిస్థాన్‌పైనే ఆడాడు. అప్పట్లో అతడు కేవలం 3 అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవంతో బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో పాక్ బ్యాటర్లను కట్టడి చేయలేకపోవడమే కాకుండా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ సమయంలో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అతడి స్థానం 151. ఆ టోర్నీ తర్వాత అతడి కెరీర్ దాదాపు ముగిసిపోయిందని అంతా అనుకున్నారు. వరుసగా మూడు ఏళ్లు జట్టుకు దూరమై, ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷-లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ - అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్



## ఏప్రిల్ 1న పెళ్లి నిజమే

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

# మెగాస్టార్ మూవీ.. అనస్వరకు లక్కీ ఛాన్స్!



వరుస ఫ్లాపులతో సతమతమైన మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. ఆయన కథానాయకుడిగా హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా -మన శంకరవరప్రసాద్ గారు-. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జనవరి 12న సంక్రాంతి బరిలో నిలిచిన ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుని ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా ఫ్యాన్స్‌ని సమ్మోహన పరిచింది.సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు పోటీపడినా వాటన్నింటినీ వెనక్కి నెట్టి సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని ఔరా అనిపించింది. ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.300 కోట్లు రాబట్టి ఈ స్థాయిలో ఈ ఏడాది ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి రీజనల్ మూవీగా నిలిచింది. అంతే కాకుండా మెగాస్టార్‌లో సరికొత్త ఉత్సాహాన్ని అందించింది.

ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత మెగాస్టార్ నటించిన -విశ్వంభర- రిలీజ్‌కు రెడీ అవుతోంది. త్వరలోనే దీని రిలీజ్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిరు మరో క్రేజీ మాస్ మసాలా యాక్షన్ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్‌తో -జన నాయగన్-, యష్‌తో -టాక్సిక్- మూవీలని నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయన నిర్మించబోతున్నారు.దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. -జన నాయగన్- చుట్టూ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ఇటీవల సెన్సార్ వివాదం ఫైనల్‌కు చేరడంతో నిర్మాత చిరు సినిమాపై దృష్టి పెట్టినట్టుగా తెలిసింది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్పటికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్‌ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్‌గా -రేఖా చిత్రం-, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్లుగా ఇన్ సైడ్ టాక్.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ


## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.




# ఫ్రీగా సినిమా చూస్తూ.. అదే సినిమాను చంపేస్తున్నారు



టాలీవుడ్ లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్ ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సినిమా కోసం ఎంతో మంది కష్టపడతారని... వాళ్ల కష్టాన్ని తక్కువ చేయొద్దని అన్నారు.